రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం



# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 19 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు



- దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర విఫలం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18: నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశ ప్రాధాన్యాన్ని తగ్గిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023లో ఆమోదించిందని, ఆ బిల్లుకు నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపెట్టాల్సిన అవసరమే లేదని వ్యాఖ్యానించారు. నియోజక వర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నా, తాజా జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకున్నా దక్షిణ భారతదేశం తీవ్రంగా నష్టపోతుందని కేటీఆర్ అన్నారు. ఈ విషయం కేంద్రంలోని పాలకులకు కూడా బాగా తెలుసని చెప్పారు. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని తాజా బిల్లు పొందలేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, మోదీ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు. పార్లమెంటులో దక్షిణ భారతదేశ గళాన్ని అణచివేస్తున్న తీరుపై బిఆర్ఎస్ తరపున తాము తీవ్ర ఆందోళనను, నిరసనను వ్యక్తంచేస్తున్నామని కేటీఆర్ చెప్పారు. మహిళా రిజర్వేషన్లకు మిగతా 3లో..

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో
- సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు



న్యూఢిల్లీ,ఏప్రిల్18 : మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని మిగతా 3లో..

## మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తుశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదరు దెబ్బలు తప్పవు



- సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్18 : మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు మిగతా 3లో..

## మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం



- పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది
- మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు

మిగతా 3లో..

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్ మిగతా 3లో..

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన





జగిత్యాల,ఏప్రిల్18 : బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరోసారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకా మాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలనుసీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర మిగతా 3లో..

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు



- రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు

టెహ్రాన్,ఏప్రిల్18 : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు మిగతా 3లో..

## హర్మ్యూజ్‌పై మళ్లీ పీటముడి

మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన




టెహ్రాన్,ఏప్రిల్18 :పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జల సంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన మిగతా 3లో..

## కాంగ్రెస్‌కు ఉద్యోగుల ఉసురు తప్పదు

- ఐదు డిఎలు పెండింగ్‌లోనే ఉన్నాయి
- ఉద్యోగ సంఘాల జేపీసీ మాజీ నేత జి దేవీ ప్రసాద్



హైదరాబాద్,ఏప్రిల్18 : తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందుల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత, జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు.ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది మిగతా 3లో..

## మహిళలను ఏకం చేస్తాం

- బిజెపి ఎంపి లక్ష్మణ్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్18: రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. ' మోదీకి ఆద రణ పెరుగుతుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకు న్నారు. మహిళలను చట్టసభలకు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం. డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని లక్ష్మణ్ అన్నారు.

## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్18 : త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించను న్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూములధరల పెంపు, రిజిస్ట్రేషన్ ధానంలోమార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విష యాల పై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్ తో కూ డిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత మిగతా 3లో..

# పూజ చేస్తుండగా విషాదం

**చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి మృతి**



హైదరాబాద్,ఏప్రిల్18 : హైదరాబాద్ బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవా రుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి (62) మరణిం చారు. వివరాల్లోకి వెళ్లే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజువారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండిపోవడంతో ఊపిరాడక కుప్పకూలింది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కాగా, వారు వచ్చేప్పటికే విజయలక్ష్మి మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు?న్నారు.

# మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

**సమాఆనం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు**
**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్18 : నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. 50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విష యంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమా వేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజక వర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాం గ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతం టలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రా ష్ట్రాల కు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసు కొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపో తున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోం దని వ్యాఖ్యానించారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయన్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు.

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత**
**నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు**
**ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం**




హైదరాబాద్,ఏప్రిల్18 : తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎప్రిల్ తెలంగాణలో ఎండలు దారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధు లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచిం చింది. ఉదయం నుంచే ఎండ తీవ్రత విపీతరంగా ఉంటోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుం చి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎం డలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్ర తలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్‌నినో ఏర్పడే సూచనలు కనిపిస్తు న్నాయి. పసిఫిక్ మహాస ముద్రం లో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ముఖ్యంగా మే, జూన్ నెలల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే సూ చనలు ఉన్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని అధికారులు చెబుతున్నారు.

# రేవంత్ దేశ ప్రజలను ఏకం చేశారు



**జీర్ణించుకోలేక పోతున్న హరీష్ రావు**
**తేజస్వీ వ్యాఖ్లయపై నిరసన తెలిపింది మేమే**
**హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల**

హైదరాబాద్,ఏప్రిల్18 : సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి విమర్శించారు. 'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరని అంటూ మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రొజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు. అక్కడ బయ్యారంలో గ్రీన్ స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ వినతిపత్రం ఇచ్చారు. ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటామని కళలు కన్నారు. మా మామ తర్వాత నేను సీఎం అవుతా లేకపోతే మా కుటుంబ సభ్యులు అవుతారని హరీశ్ రావు భావించారు' అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో హరీశ్ రావు వేరే పార్టీల నాయకుల ఇళ్లకు వెళ్లలేదా అని ఎంపీ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్ విధానం క్రాస్ బీడ్ అంటున్న హరీశ్ రావు... అసలు బీఆర్ఎస్ విధానం క్రాస్ బీడ్ అంటూ వ్యాఖ్యానించారు. క్రాస్ ఓటింగ్ చేసి తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని విమర్శించారు. కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మాట్లాడారని ఎంపీ తెలిపారు. తాను స్వయంగా స్పీకర్ వద్ద సమయం తీసుకుని వెళ్లి తేజస్వి సూర్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఆందోళన చేశామని... స్పీకర్‌ను కలిసి తేజస్వి సూర్యపై ఫిర్యాదు చేశామని తెలిపారు. రేవంత్ రెడ్డి మళ్లీ, మళ్లీ ఉండాలి... కేసీఆర్ ఎప్పటికీ ఫామ్ హౌస్‌కు పరిమితం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

**డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు**
**అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం**
**తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్**



చెన్నై,ఏప్రిల్18 : మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారం పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిలును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రా ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధాన మంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**20న కాటారాం సభలో విడుదల**
**చేయనున్న రేవంత్**



హైదరాబాద్,ఏప్రిల్18 : తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా' పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అంద నుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమా రు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుం ది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధు లను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతు లకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగం లో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

# ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

**పోలవరం ప్రాంతంలో తొలగని భయాందోళన**

ఏలూరు,ఏప్రిల్18 : పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది. ఆవు మృతదేహాన్ని గమని ంచిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షించేందుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరిస్తోందో తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పులి సంచారం కారణంగా గ్రామస్తులు, అలాగే పోలవరం ప్రాజెక్ట్ కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అలాగే పరిస్థితిని నిశితంగా గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రకాశ్ రాజ్‌పై వందకోట్లకు పరవునష్టం

**కేసు దాఖలు చేసిన టిటిడి బోర్డె సభ్యుడు భాను**

తిరుపతి,ఏప్రిల్18 : నటుడు ప్రకాశ్ రాజ్‌పై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి పరువు నష్టం దావా వేశారు. రామలక్ష్మణులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్లకు దావా వేశారు. భాను ప్రకాశ్ తరపు న్యాయవాది.. ప్రకాశ్ రాజ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. హిందువుల మనోభావాలు కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు చేశారని భానుప్రకాశ్‌ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో రామ లక్ష్మణులపై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యా ఖ్యలు వివాదాస్పదంగా మారాయి. రామలక్ష్మణులు ఉత్తర భారత‌దేశం నుంచి వచ్చిన వలస కూలీలు అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తరభారత దేశానికి చెందిన రామలక్ష్మణులు.. దక్షిణాదికి చెందిన రావణుడి పొలంలో పండ్లను దొంగతనం చేశారని అన్నారు.రామలక్ష్మణులను వలస కూలీలు అంటూ ప్రకాశ్ రాజ్ చేసినవ్యాఖ్యలపైహిందూసంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

# భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏశాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు.ప్రతిపక్షం ట్రాప్‌లోపడకుండా ఓపికగాసమాధానాలు ఇచ్చానన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమ యంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# పులి బయటకు వస్తే..ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

**ఎన్ని ఆవులను తిన్నదో బయటపెడతాం**
**కెసిఆర్ జగిత్యాల సభపై పిసిసి చీఫ్ సెటైర్లు**



హైదరాబాద్,ఏప్రిల్18 : పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొ న్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభప డ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొన నున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్ రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్ చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహిం చారు.అక్రమంగా బిల్లునుపాస్‌చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు. ఉత్తర భారతదేశానికి ఎక్కువ సీట్లు ఇచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ నియంతృత్వ పోకడకు చెక్ పడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవాలనే డీ లిమిటేషన్‌తో ముడిపెట్టారని తెలిపారు. తెలంగాణలో రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కుల గణన చేశారని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాలు విసిరారు. జైశ్రీరామ్ అనకుండా కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే మిషన్ రెడ్డికి శ్రీరాముడు కావాలని విమర్శించారు.జైశ్రీరామ్ అనకుండా తాను చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసి కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని నిలదీశారు. జై శ్రీరామ్ అనకుంటే బీజేపీకి మనుగడ లేదని అన్నారు. దేవుడి పేరు చెబితే ఓట్లు రాలే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తేజస్వీ చిన్న పిల్లోడని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తేజస్వీ దేవుడి పేరు చెప్పుకొని గెలిచిన వారని విమర్శించారు. ఆయన యాక్సిడెంటల్‌గా ఎంపీ అయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటక గురించే తేజస్వికి ఏమాత్రం తెలియదని అన్నారు. తెలంగాణ గురించి తేజస్వికి ఏం తెలుసని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లను బీసీలకు ఇచ్చామని స్పష్టం చేశారు. మనువాద బీజేపీకి మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అత్యధికంగా మహిళా నాయకులను తయారు చేసింది కాంగ్రెస్ అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఉద్యోగుల ఉసురు తప్పదు

చనిపోయారని,రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్ శాఖలో కమిషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సోదర బంధం ఉందని, బీజేపీ రాజకీయంతోనే మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లు ఆగిపోయింది .

# స్కూల్ పరిసరాల్లో సిగరెట్, గుట్కా నిషేధం

**పాన్ షాపుల్లో పోలీసుల తనిఖీలు..హెచ్చరిక**

హైదరాబాద్,ఏప్రిల్18 : ఆపరేషన్ సేఫ్ స్కూల్ పేరుతో విద్యాసంస్థల దగ్గర ఉండే పాన్ షాపుల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్,స్పెషల్ టీం, ఎచ్ న్యూ మొత్తం 5000 మంది సిబ్బంది ఈ రైడ్స్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న 500కుపైగా పాన్ షాపుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్లలోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించ కూడదని సీపీ సజ్జనార్ ఆదేశించారు. అలా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు పాన్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని.. తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. స్కూలు పరిసరాలు పొగాకు రహితంగా ఉండాలని సూచించారు.స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని తమకు పలు ఫిర్యాదులు అందుతున్నాయని ప్రస్తావించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తుపై ఆందో ళన చెంది తమకు ఫిర్యాదులు చేశారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. తమ పోలీస్ సిబ్బంది కూడా డికాయ్ ఆపరే షన్ నిర్వహించారని.. పొగాకు ఉత్పత్తులు స్కూల్ విద్యార్థులకు అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందని చెప్పుకొచ్చారు. స్కూళ్ల వద్ద కొన్ని రోజుల నుంచి నిఘా పెట్టామని.. ఈరోజు ఐదు వేలమంది పోలీసులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. పొగాకు ఉత్పత్తులను విద్యా ర్థులు తీసుకోవడం మొదలుపెడితే.. డ్రగ్స్ వైపు మళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బ్యాన్ అయిన పాన్ మసాలాలు, గుట్కాలు వంటివి ఎవరైనా అమ్ముతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కొన్ని పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న వస్తువులను సీజ్ చేశారు పోలీసులు. లోకల్ వస్తువులకు బ్రాండెడ్ ముద్ర వేసి అమ్ముతున్న కొన్నింటిని.. అదే విధంగా ఈ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్ హిల్స్ లోని ఓ పాన్ షాపులో ఈ సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లను పోలీసులు.స్వాధీనం చేసుకున్నారు



# డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన బిల్లు ఇప్పటికే ఆమోదం పొందింది కాబట్టి, ఈ దేశ మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలనుకుంటే ప్రస్తుతం ఉన్న 543 స్థానాలతోనే అమలు చేయవచ్చని చెప్పారు. పార్లమెంటులో దక్షిణ భారతదేశానికి ప్రస్తుతం 24? స్థానాలు ఉన్నాయని, ఆ 24 శాతం స్థానాలు యథాతథంగా కొనసాగేలా చూడాలని అన్నారు. ఒకవేళ దక్షిణ భారత ప్రాధాన్యాన్ని 24 శాతం కంటే తగ్గిస్తే ఈ దేశ నిర్మాణంలో విశేష కృషిచేసిన దక్షిణ భారత ప్రజల నుంచి తీవ్రమైన నిరసనలు,



ఆగ్రహం వ్యక్తమవుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

(మొదటిపేజీ తరువాయి)

అంతర్జాతీయమీడియాపేర్కొంది. వాటిల్లో భారత జెండా ఉన్న ట్యాం కర్ ఒకటి ఉన్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బ ంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం. కాగా, అమెరికాతో చర్చల సందర్భంగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటిం చింది. అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. దీంతో



ఇరాన్ తిరిగి హోర్ముజ్ జలసంధిని మూసేసింది. హోర్ముజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

# హార్మ్యూజ్‌పై మళ్లీ పీటముడి

(మొదటిపేజీ తరువాయి)

సము ద్ర నిర్బంధం కొనసాగు తుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టలన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమచా రాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. ఈక్రమంలో హర్మ్యాజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివే స్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవు లపై అమెరికా



దిగ్బందనం ఉన్నంత వరకు హర్మ్యాజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుం దని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మ్యాజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారం లోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయనఅన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య





(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమ వుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమారు గంటసేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

(మొదటిపేజీ తరువాయి)

కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శిం చారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్



ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మ్యాజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం




**నిడదవోలు,ఏప్రిల్18 :** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపో యిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానిం చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.సీఎం చంద్రబాబు ప్రసంగిం చారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీశక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతని స్తున్న ట్లు చెప్పారు.కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు.ఆతర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని ఆన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశ వ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్వి భజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలి పారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోం దని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివం గత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పిం చారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తం గా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరక ట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వే షన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు. మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

## మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

- పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది
- మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు




**నిడదవోలు,ఏప్రిల్18 :** గోదావరి పుష్కరాలను వచ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరు కుతామని చెప్పి,నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నా యని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మను గడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వం సమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకు ంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మనఇల్లు- మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నా రు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్ తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యా చరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీ నెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరిం చారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వాకల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలు ష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నిడద వోలు పర్యటనలో తక్కువ అభివృద్ధి చూపించిన శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తానని తెలిపారు. బాగా పనిచేస్తే అభినందిస్తానని.. లేకపోతే పని నేర్పిస్తానని.. అప్పటికీ బాగాలేకపోతే.. ఇక బాగుండదని హెచ్చరించారు. అధికారులు, తాను ప్రజలకు సేవకులం మాత్రమేనని.. పెత్తందార్లం కామని స్పష్టం చేశారు. కొన్ని శాఖలకు వ్యసనాలు ఉన్నాయని.. ఆ వ్యసనాలు పోవాలని సీఎం చంద్రబాబు మందలించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్‌లు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమి టేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగి ంచేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చే వారనితీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచిం చారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొ న్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు.మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్‌రెడ్డిసవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజ మెత్తారు. నార్త్, సౌత్ మధ్య అం తరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలి కారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుం దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిం దేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చి నంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

### విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం

### జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి



**కాకినాడ,ఏప్రిల్18 :** ఇంటి నేరాలకు పాల్పడుతున్న ఒక దొంగను, అలాగే మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు దొంగలను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.25 లక్షల ముప్పై వేలకు పైగా విలువైన 117 గ్రాముల బంగారం, 629 గ్రాముల వెండి అభరణాలు, 1 లక్ష 95 వేల నగదు ఐదు లక్షలు ఆరు విలువైన ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి బిందు మాధవ్ తెలిపారు. అలాగే కాకినాడ జిల్లాలో కాకినాడ వన్ టౌన్, టూ టౌన్, కోరంగి, సామర్లకోట పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో జరిగిన పది కేసులను ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. శనివారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి కేసులు వివరాలు వెల్లడించారు. కాకినాడ ఏటిమొగకు చెందిన రేకాడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కాకినాడ పోర్ట్ పోలీసు స్టేషన్లో కేసు ఉన్నదని శనివారం కోరంగి వంతెన వద్ద ఉండగా ఎస్సై పి సత్యనారాయణ అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. మోటార్ సైకిల్ దొంగతనాలుకు పాల్పడుతున్న కాకి నాడ రామారావు పేటకు చెందిన వనమాడి జానకిరామ్, మాడుగుల మం డలం సత్యవరం గ్రామానికి చెందిన రేఖ సతీష్ అనే ముద్దాయిలను సామర్లకోట కాకినాడ రోడ్డులో ఈరోజు ఉదయం సామర్లకోట సీఐ ఎ కృష్ణ భగవాన్ అరెస్టు చేశారని వీరి నుంచి రూ.ఐదు లక్షల విలువైన ఆరు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ముద్దాయిలు తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి ఇంటిలో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతుంటారని చెప్పారు. కోర్టులో ముద్దాయిలను హాజరు పరిచినట్లు వెల్లడించారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తాళాలు బయటకు కనపడేలా వేసి ఉంచవద్దని ఆ తాళాలను అక్కడే దాచవద్దని పోలీసులు సూచిం చారు. అలాగే ఊరి కి వెళుతున్న వారు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియజేస్తే వారు ఎల్హెచ్ఎంఎస్ అనే పరికరాన్ని అమర్చి దొంగతనాలు జరగకుండా కాపాడుతా రన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకరులలో దాచుకోవాలని, అవకాశం ఉన్నంతవరకు సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ బిందు మాధవ్ సూచిం చారు. కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బి డిఎస్పి కేవి సత్యనారాయణ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కేసులు సాధనలోను ముద్దాయిలని పట్టుకో వడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

## మాదక ద్రవ్య రహిత సమాజం కోసం పోరు

### ఐద్వా రాష్ట్ర కార్యదర్శి పిలుపు

**కర్నూలు,ఏప్రిల్18 :** గంజాయి మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం కలిసి పోరాడాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి బి సావిత్రి పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్ లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు శ్యామల అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో యువత డ్రగ్స్ కి మధ్యనీ అలవాటయ్యి మహిళల పైన హత్యలు, మానభం గాలు దాడులు చేస్తున్నారని విమర్శించారు. నెల్లూరు, కడప, విశాఖ, మదనపల్లి, కర్నూలు జిల్లాలో, ఇలా చెప్పుకుంటూపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా అనేక హత్యలు మహిళలపైన ఎక్కువ జరుగు తున్నా యి. ఒక్క నెలలో 18 కేసులు అత్యాచారాలకు మర్డర్లకి మహిళలు గురయ్యారు .దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఏ రాజకీయ పార్టీలోఉన్న నాయకులు డ్రగ్స్ మాఫియాకుఅండగా ఉంటారో వారిని ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకు గాని పార్టీ సభ్యత్వానీ నుండి తొలగించాలని పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి. వాళ్లపైన పార్టీలు కఠినమైన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది. మద్యాన్ని కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వాలే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని ఎన్నికల ముందు ప్రచారం చేశారు,ఇది సరైనది కాదని తెలియజేశారు. ఏదైనా యువతకు నాణ్యమైన విద్య నాణ్యమైన ఆహారము నాణ్యమైన వైద్యం అందించాలని ఐద్వా డిమాండ్ చేసింది.మహిళలకుఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మద్యం, డ్రగ్స్ , కంట్రోల్ చేసి యువతకు మంచి భవిష్యత్తు అందించాలని మహిళల మానప్రాణాలను కాపాడాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పరువు హత్యలు ఎక్కువైనాయని చిన్న పిల్లలకి ఎక్కడ రక్షణ లేకుండా పోయిందని ఇవన్నీటికీ పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి అగత్యాలకు పాల్పడిన వాళ్ళని కఠినంగా శిక్షించాలని విమర్శించారు. భవిష్యత్తులో ప్రజలందరూ గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల పైన కలిసి వచ్చే సంఘాలతో కలిసి వచ్చే మేధావులు అందరిని కలుపుకొని ఆందోళనకు సిద్ధమవుతమన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి ఆటోడ్రైవర్ ఆత్మహత్య

బలగం టీవీ, హైదరాబాద్



ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వ్యసనం మరో ప్రాణాన్ని బలి తీసుకుంది. తక్కువ సమయంలో అధికంగా డబ్బు సంపాదించాలని ఆశపడి గేమింగ్‌కు బానిసైన ఓ యువకుడు ఒక్క రోజులోనే రూ.30 వేల భారీ మొత్తాన్ని కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది.

పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్‌కు చెందిన సోంపాల్ (32) 8 ఏండ్ల క్రితం నగరానికి వచ్చి కుటుంబంతో కలిసి దుండిగల్ తాండా–2లో నివసిస్తూ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై శుక్రవారం ఒక్క రోజే సుమారు రూ.30 వేల వరకు నష్టపోయాడు. ఇదిలా ఉండగా బంధువుల శుభకార్యానికి స్వగ్రామానికి వెళ్లాల్సి ఉండగా డబ్బులు కోల్పోయిన విషయం బయటపడుతుందనే భయంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. భార్య మందలిస్తుందనే ఆందోళన, అప్పుల ఒత్తిడి కలిసి అతడిని మానసికంగా కుంగదీసాయి. శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ రాడ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి సీతక్క

బలగం టీవీ, హైదరాబాద్

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశుసంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు. నేరుగా ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలిస్తున్నామన్నారు. ములుగు జిల్లాలోని ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో, సర్వాపురంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారి నుంచి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లోని సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మారుమూల ప్రాంతాల నుంచి కార్యాలయాలకు రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సమస్యలు, గ్రామ అభివృద్ధిపై కూలంకషంగా చర్చించుకోవడానికి అణువుగా ఉంటుందన్నారు. ప్రజలతో మమేకమై పనిచేయడానికి అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించడంతో ప్రజలకు ఉపశమనం కలుగడమే కాకుండా మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కరించడానికి వీలవుతుందని చెప్పారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని, గ్రామాలకే ప్రభుత్వ యంత్రాంగం, అన్ని శాఖల అధికారులు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 20 నుంచి 26 వరకు సంక్షేమవారం

- 99 రోజుల ప్రగతి ప్రణాళికపై సీఎస్ సమీక్ష

బలగం టీవీ, హైదరాబాద్



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక’లో భాగంగా ఈనెల 20నుంచి 26వ తేదీ వరకు ‘సంక్షేమవారం’ నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. ఈ మేరకు శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. సంక్షేమ వారంలో రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సేవల్ని మెరుగుపరచడం, విద్యార్థులు, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. సంక్షేమ వారం లక్ష్యాలు, షెడ్యూల్ చేయబడిన కార్యక్రమాల్లో పకడ్బందీ ప్రణాళిక, పర్యవేక్షణ, విస్తృత భాగస్వామ్యం ఉండేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా ఏరోజు ఏ కార్యక్రమాలు ఎలా నిర్వహించాలనే ప్రణాళిక షెడ్యూల్‌ను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ వివరించారు. నిర్దేశించిన అన్ని పనుల కార్యాచరణ అమలును నిశితంగా పర్యవేక్షిస్తూ, సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. రోజువారీ నివేదికలతో పాటు సమగ్ర ఏకీకృత నివేదికను అందించాలి. ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉత్పల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ సీహెచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

### ఇదీ షెడ్యూల్

8 ఏప్రిల్ 20 : అన్ని సంక్షేమ విద్యా సంస్థల్లో సమగ్ర వంటశాల మరియు పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలి. పరిశుభ్రతా ప్రమాణాలను నిర్ధారించడానికి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలి.

8 ఏప్రిల్ 21: విద్యార్థుల్లో సృజనాత్మకత, మేధో వికాసాన్ని ప్రోత్సహించేందుకు క్విజ్, చర్చ, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించాలి.

8 ఏప్రిల్ 22: హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిన్నపాటి మరమ్మతులపై దృష్టి పెట్టాలి. అధికారులు అంచనాలు సిద్ధం చేసి, అవసరమైన అనుమతులు పొంది, వేసవి సెలవుల్లో పనులు పూర్తిచేయాలి.

8 ఏప్రిల్ 23: విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు, తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలు (పేరెంట్ టీచర్ మీటింగ్స్) నిర్వహించి, ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించాలి.

8 ఏప్రిల్ 24: ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలి.

8 ఏప్రిల్ 25: క్రీడలు, ఆటలు, కళలు, చేతిపనులు, సంగీతం, డిజిటల్ అక్షరాస్యత, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలను చేర్చి విద్యార్థుల కోసం వేసవి శిబిరాలు నిర్వహించాలి.

8 ఏప్రిల్ 26: రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో “బడి బాట” కార్యక్రమాన్ని నిర్వహించాలి.




## ఉద్యమకారుల విడుదల కోసం కవిత ఆందోళన

- మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌లో వద్ద ధర్నా

బలగం టీవీ, హైదరాబాద్

చలో సెక్రటేరియట్ ఆందోళన సందర్భంగా అరెస్టైన తెలంగాణ ఉద్యమకారుల విడుదల కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం సెక్రటేరియట్‌కు వెళ్లేందుకు బయల్దేరిన ఉద్యమకారులను పోలీసులు అరెస్ట్ చేసి మెహదీపట్నం, నాంపల్లి, పంజాగుట్ట తదితర పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కవిత మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిర్బంధంలో ఉన్న ఉద్యమకారులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. వారిని విడుదల చేసే వరకు అక్కడి నుంచి కదలబోనని స్పష్టం చేస్తూ, ఇతర పోలీస్ స్టేషన్లలో ఉన్న వారినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఉద్యమకారులను విడుదల చేయడంతో కవిత వారిని వెంట తీసుకుని బయటకు వచ్చారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కూడా ఉద్యమకారులను జైలులో పెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఉద్యమకారులకు భూమి, పెన్షన్ వంటి హక్కులను తక్షణమే అమలు చేయాలని, లేకపోతే జాగృతి ఆధ్వర్యంలో భూపోరాటాలు చేపట్టి భూములను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు తగిన గౌరవం, హక్కులు ఇప్పటికీ అందలేదని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీలో ఉద్యమకారుల బిల్లుపై చర్చ కూడా జరపకపోవడం మోసం చేసినట్లేనని పేర్కొన్నారు. ఉద్యమకారులు ధైర్యంగా ఉండాలని, తమ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలని కవిత పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రారంభించిన భూపోరాటాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

# చారిత్రక కట్టడాల సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- మెట్ల బావుల సంరక్షణకు రూ. 10 కోట్ల నిధుల మంజూరుకు కృషి
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- పునరుద్ధరించిన అడిక్‌మెట్ మెట్లబావిని ప్రారంభించిన మంత్రి




బలగం టీవీ, హైదరాబాద్

చారిత్రక వారసత్వ కట్టడాల సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని చారిత్రక అడిక్‌మెట్ మెట్లబావిని శనివారం రాత్రి ఆయన ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అలాగే బావోలి ఆర్ట్ సంగమ్‌ను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... మెట్లబావులు కేవలం నీటి వనరులు మాత్రమే కాకుండా పూర్వీకుల శిల్పకళా నైపుణ్యానికి, నాటి జీవనశైలికి సజీవ సాక్ష్యాలని తెలిపారు. ఇలాంటి వారసత్వ సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ చారిత్రక బావికి పూర్వ వైభవం తీసుకురావడంలో దొడ్ల డైరీ సంస్థ ప్రశంసనీయమైన పాత్ర పోషించిందని మంత్రి పేర్కొన్నారు. తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఈ ప్రాజెక్టు కోసం రూ. 1 కోటి భారీ విరాళాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. గత మూడేండ్లుగా ‘సాహె’ సంస్థ ప్రతినిధులు పట్టువదలని శ్రమతో సుమారు 3 వేల టన్నుల చెత్తను తొలగించి, ఈ బావికి పునర్జీవం పోశారని వివరించారు. ఈ పునరుద్ధరణ పనుల్లో కీలక పాత్ర పోషించిన ఆర్కిటెక్ట్ కల్పన రమేష్, గ్యాలరిస్ట్ అన్నపూర్ణ మాడిపడిగ చేసిన కషిని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 600 బావులలో ఇప్పటికే 30 బావులను పునరుద్ధరించామని, భవిష్యత్తులో ప్రత్యేకంగా ‘స్టెప్ వెల్ సర్క్యూట్ టూరిజం’ను అభివద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. వారసత్వ సంపద పరిరక్షణలో భాగంగా మెట్ల బావుల పునరుద్ధరణ కోసం పర్యాటక, సాంస్కృతిక శాఖల ద్వారా రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు తన వంతు కషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చారిత్రక కట్టడాలను కేవలం ప్రదర్శన వస్తువులుగానే కాకుండా, వాటిని సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అక్కడ వివిధ కళా ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబరులో రాష్ట్రంలోని 13 చారిత్రక ప్రాంతాల్లో నెల రోజుల పాటు ‘బావిలీ ఆర్ట్ సంగమం’ పేరుతో ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఓయూ వంటి విద్యా క్షేత్రంలో ఇటువంటి కట్టడాలను పునరుద్ధరించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి పట్ల అవగాహన పెరుగుతుందని, ఈ బావి నీటిని విశ్వవిద్యాలయ తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ ఎండీ అండ్ సీఈఓ సునీల్ రెడ్డి, సాహి ఫౌండేషన్ ఫౌండర్, ఆర్కిటెక్ట్ కల్పన రమేష్, గ్యాలరిస్ట్ అన్నపూర్ణ, ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డి, ఓయూ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# గ్రౌండ్‌వాటర్ తగ్గిన ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్




- నీటి వృధాను అరికట్టేందుకు అందుబాటులోకి ‘పానీ’ యాప్
- జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

బలగం టీవీ, హైదరాబాద్

నగరంలో రాబోయే 45రోజులు నీటి సరఫరా అత్యంత కీలకమని, డిమాండ్‌కు అనుగుణంగా నీటిని సరఫరా చేస్తామని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన నీటిని అందించేందుకు జలశాయాల్లో అవసరమైన నీటి నిల్వలున్నాయని, ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. శనివారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ‘సమ్మర్ యాక్షన్‌ప్లాన్’లో భాగంగా ట్యాంకర్ మేనేజ్‌మెంట్, ప్రస్తుత వేసవి పరిస్థితుల్లో నీటి సరఫరా, ట్యాంకర్ డిమాండ్, భూగర్భజలాల స్థితి, ప్రజల సహకారంపై మాట్లాడారు. ప్రతి నీటిచుక్కా విలువైందేనని ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా వేసవి కాలానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. నగరవాసులు 20శాతం నీటిని పొదుపుగా వాడుకుంటే 45 రోజులు గట్టెక్కినట్టేనని అభిప్రాయపడ్డారు. 2.053.2చ.కిమీతో ఓఆర్ఆర్ వెలుపల వరకు జలమండలి విస్తరించిందన్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీలు, వెలుస్తున్న భవుల అంతస్తులతోపాటు పలు ప్రాంతాలల్లో నీటి నిల్వలు అడుగంటడంతోపాటు బోర్‌వెల్స్ ఎండిపోయానన్నారు. గత నాలుగేండ్ల డేటాను పరిశీలిస్తే, నీటి ట్యాంకర్ల డిమాండ్ గణనీయంగా పెరిగిందని వెల్లడించారు. 2021 జనవరిలో సుమారు 52 వేల ట్యాంకర్లు సరఫరా చేయగా, 2026 నాటికి అది లక్షా ఎనిమిది వేల వరకు పెరిగిందని పేర్కొన్నారు. మార్చిలో అయితే ఈ డిమాండ్ మూడు రెట్లు పెరిగినట్లు వివరించారు. దానికి అనుగుణంగా 86 ప్రాంతాలల్లో ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి అవసరాన్ని బట్టి మూడు షిఫ్ట్‌లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారీ నియంత్రణలోనే ఉందని తెలిపారు. నగరంలోని 80 శాతం ప్రాంతాల్లో ట్యాంకర్ల అవసరం లేకుండా సరఫరా సజావుగా జరుగుతుండగా, కేవలం 20 శాతం ప్రాంతాల్లో మాత్రమే అధిక డిమాండ్ ఉందని చెప్పారు. ముఖ్యంగా ఎస్ఆర్ నగర్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్ పల్లి వంటి ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గడం, హై రైజ్ భవనాలు పెరగడం వల్ల ట్యాంకర్లపై ఆధారపడుతున్నారని వివరించారు. ప్రస్తుతం నగరంలో రోజుకు సుమారు 11 వేల ట్యాంకర్లు బుక్ అవుతున్నాయని, అందులో 80 నుండి 90 శాతం డిమాండ్ కొద్ది ప్రాంతాల్లోనే కేంద్రీకతమైందని తెలిపారు. మొత్తం 14 లక్షల కనెక్షన్లు ఉన్నప్పటికీ, కేవలం 48 వేల మంది మాత్రమే ట్యాంకర్ సేవలను వినియోగిస్తున్నారని, అందులోనూ కొద్దిమంది ఎక్కువగా ట్యాంకర్లు బుక్ చేస్తున్నారని వివరించారు. నీటి సరఫరా రోజుకు సుమారు 560 నుండి 570 ఎంఎల్‌డీ స్థిరంగా కొనసాగుతోందని, సమస్యలు ప్రధానంగా భూగర్భ జలాల తగ్గుదల కారణంగా వస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ట్యాంకర్ల ద్వారా సరఫరా, ఫిల్లింగ్ స్టేషన్ల ఏర్పాటు, ట్రాన్స్‌మిషన్ మానిటరింగ్ వంటి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభిస్తున్నా మన్నారు. మోటర్లు పెట్టి నీటిని అధికంగా లాగడం, వాహనాలు కడగడం, తాగునీటిని వథా చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే వందల కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించినట్లు తెలిపారు. ప్రజల సహకారం కోసం “పానీ యాప్”ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ యాప్ ద్వారా నీటి దుర్వినియోగాన్ని ఫోటో తీసి పంపితే తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. వాలంటీర్లను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తామన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత కీలకమని తెలిపారు. ట్యాంకర్లపై ఆధారపడుతున్న ప్రాంతాల్లో ఈ నిర్మాణాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. కలుషిత నీటి సమస్యలను గుర్తించడానికి ఆధునిక రోబోటిక్ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. పైప్‌లైన్లలో లీకేజీలు, నీటి కాలుష్య సమస్యలను తక్కువ సమయంలో గుర్తించి పరిష్కరించగలుగుతున్నామని చెప్పారు. ఇక మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. పరిశ్రమలు, పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్ కోసం ఈ నీటిని వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వచ్చే 45 రోజులు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ కనీసం 20 శాతం నీటిని ఆదా చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్న అలవాట్లు మార్చుకోవడం ద్వారా భారీగా నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. అదనంగా, గోదావరి జలాలను నగరానికి తీసుకురావడానికి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే సంవత్సరం చివరికి అదనపు నీటి వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మొత్తానికి, నీటి సంరక్షణలో ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, సమిష్టిగా కషి చేస్తేనే ఈ వేసవిని విజయవంతంగా ఎదుర్కొనగలమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రీజియన్ ఈడీలు పంకజ, అశోక్ సామ్రాట్, సంతోష్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, డైరెక్టర్లు ఆపరేషన్స్–1,2,3 వినోద్ భార్గవ, నారాయణ, శీనివాస రెడ్డి, సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందర్నీ దారుణంగా వంచించారు

- టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్

బలగం టీవీ, హైదరాబాద్

ప్రధాని మోడీ పచ్చి మోసగాడని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ముడి పెట్టటం ద్వారా ఆయన దేశంలోని మహిళం దర్నీ దారుణంగా వంచించారని దుయ్య బట్టారు. సిద్ధాంత రీత్యా ఆరెస్సెస్, బీజేపీ అనేవి మహిళా వ్యతిరేక సంస్థలని వ్యాఖ్యానించారు. మనువాదాన్ని దేశంపై బలంగా రుద్దటమే వాటి అసలు లక్ష్యమని అన్నారు. అందువల్లే మహిళా బిల్లును డీలిమిటే షన్‌తో ముడిపెట్టి నీరుగార్చారని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వ హించిన విలేకర్ల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, అధికార ప్రతినిధి లింగంయాదవ్. నాయకులు కల్పనారెడ్డి తదితరులతో కలిసి మహేశ్ కుమార్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవటాన్ని ప్రజాస్వామ్య విజయం గా ఆయన అభివర్ణించారు. దీంతో మోడీ సర్కార్ నియంతృత్వ పోకడలకు అడ్డుకట్ట పడిందని తెలిపారు. మహిళాబిల్లుతో ముడిపెట్టి అశాస్త్రీయంగా, అక్రమంగా డీలిమిటే షన్ బిల్లును తీసుకురావాలన్న బీజేపీ కుట్రను కాంగ్రెస్‌తో కలిసి ప్రతిపక్షాలు భగ్నం చేశాయని తెలిపారు. ఆర్టికల్ 370 మీద ఉన్న శ్రద్ధ మహిళా బిల్లుపై ఎందుకు లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తున్న బీజేపీ నేతలు.. ఆ పార్టీ ఏర్పడిన 46 ఏండ్లలో ఒక్క మహిళనైనా అధ్యక్షురాలిగా నియమించారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అడ్డుకు న్నది మహిళా బిల్లును కాదని.. అక్రమంగా తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లునే అని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలంటూ తమ పార్టీ డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. కానీ 2029, 2034 అంటూ బీజేపీ మహిళలను మోసం చేసిందని విమర్శించారు. 2023లో బిల్లు ఆమోదం పొందినా ఇప్పటి వరకు అమలు ఎందుకు కాలేదో బీజేపీ నేతలే చెప్పాలంటూ ఎద్దేవా చేశారు.

మహిళా రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ పైనా, ఇతర ప్రతిపక్షాలపైనా విమర్శలు గుప్పిస్తు న్న




కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి... వచ్చేసారి ఎన్నికల్లో ‘జై శ్రీరామ్..’ అనకుండా ఓట్లను అడగాలంటూ మహేశ్ కుమార్ సవాల్ విసిరారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఆయన సికింద్రాబాద్‌కు చేసింది ఏముందని నిలదీశారు. ఇన్నేండ్ల తన రాజకీయ జీవితంలో కిషన్‌రెడ్డి... ఒక్క ఓబీసీ నాయకుడినైనా తయారు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై ఆ పార్టీ రాష్ట్ర నేతలు, ఎంపీలు మౌనంగా ఉండటం శోచనీయమ న్నారు. మహిళా బిల్లుపై బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సోమవారమే ఆ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల సభ కోసం టైగర్ (కేసీఆర్) బయటకొస్తు న్నారు కదా?అని అడగ్గా.. ‘రానీయ్యండి.. ఆ టైగర్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని మేకలు, గొర్రెలు, బర్రెలు, ఎన్ని కాళేశ్వరాలను తిన్నదో లెక్కలతో సహా

## నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం

బలగం టీవీ, హైదరాబాద్

జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న మోటార్లు సీజ్ చేశారు. శనివారం రాజేందర్ నగర్ జోన్–5, ఓ అండ్ ఎం డివిజన్ నంబర్–9, హైదర్ గూడ పరిధిలోని శివ నగర్ కాలనీ, ఉప్పర పల్లిలో నల్లాకు బిగించిన మోటార్లను విజిలెన్సు అధికారులు నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 12 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వినియోగదారులు నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే, వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకవేళ తక్కువ ప్రెజర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలన్నారు. లేదా జలమండలి కస్టమర్ కేర్ నెంబర్ 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

## ‘బంతితో రాణించడం మినహా మరే సమాధానం లేదు’

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. జట్టులో స్టార్ క్రికెటర్లకు కొదవ లేకున్నా విజయాలు మాత్రం దక్కడం లేదు. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ముంబై ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో ఓటమి అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. అసలేం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని, చెప్పడానికి కూడా ఏమి లేదన్నాడు.అలా హార్దిక్ పాండ్యా ఎందుకు అన్నాడో మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు. బౌలర్ల పేలవ ప్రదర్శన నేపథ్యంలోనే హార్దిక్ ఈ వ్యాఖ్యలు చేశాడని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పేర్కొన్నాడు.’పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా చెప్పడానికి ఏం లేదన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే అతని దగ్గర ఎలాంటి సమాధానాలు లేవు. గత మ్యాచ్‌లో కొన్ని ఓవర్లలో 20 పరుగుల కంటే ఎక్కువ సమర్పించుకున్నామని హార్దిక్ తెలిపాడు. అయితే ప్రస్తుత ఫార్మాట్‌కు ఈ మాటలు ఏ మాత్రమ అమోదయోగ్యం కాదు. ఈ రోజుల్లో 190 పరుగులు చాలా తక్కువ. పంజాబ్‌పై 190ం లక్ష్యం నమోదు చేసిన ముంబై.. 20 పరుగులు తక్కువగా చేసింది.ఇది స్లో పిచ్ అని, 240 పరుగులు చేయడం కష్టమని హెడ్ కోచ్ జయవర్దనే అభిప్రాయపడ్డాడు. అయితే ఈ పిచ్‌పై 240 చేయకున్నా.. 220–230 పరుగులు చేయవచ్చు. అయితే 230 చేసినా ముంబై గెలిచే స్థాయిలో లేదు. 190ం లక్ష్యం ఉన్నప్పుడే దీపక్ చాహర్ తన తొలి ఓవర్‌లో 21 పరుగులు ఇచ్చుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా కూడా అంతే. తర్వాత స్పెల్‌లో బుమ్రా–ఘజన్‌ఫర్ కాస్త కట్టడి చేయగలిగారు. మళ్లీ ఎప్పుడైతే దీపక్ చాహర్ వచ్చాడో.. మ్యాచ్ నుంచి ముంబై దూరమైంది.జస్‌ప్రీత్ బుమ్రా వైఫల్యం కూడా ముంబైపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అతను ఒక్క వికెట్ కూడా తీయలేదు. ట్రెంట్ బౌల్ట్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. శార్దూల్ ఠాకూర్ వికెట్ తీసినా.. అతను చాలా రిస్క్ బౌలర్. ఘజన్‌ఫర్ ఒక్కడు పర్వాలేదనిపించాడు. మిచెల్ సాంట్నర్ కూడా ఇబ్బంది పడ్డాడు. ముంబై ఈ సమస్యల నుంచి ఎలా బయటపడుతుందో చూడాలి. బౌలింగ్ గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. బంతితో రాణించడం మినహా మరే సమాధానం లేదు.’అని అశ్విన్ విశ్లేషించాడు.

...

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు..

- ఎస్పీ మహేష్ బి. గితే



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 20 మందికి సిరిసిల్ల కోర్టు జైలు శిక్షలు, జరిమానాలు విధించినట్లు ఎస్పీ మహేష్ బి. గితే శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన వీరిని మేజిస్ట్రేట్ ప్రవీణ్ ముందు హాజరుపరచగా,పట్టుబడిన వారిలో తొమ్మిది మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 4,000 రూపాయల జరిమానా, మరో ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 5,000 రూపాయల జరిమానా, ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు 5,000 రూపాయల జరిమానా, మిగిలిన ఇద్దరికి మాత్రం ఒక్కొక్కరికి పది వేల రూపాయల చొప్పున భారీ జరిమానా విధిస్తూ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశార ని అన్నారు. అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వల్ల భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఆటంకం కలుగుతుందని, పోలీస్ వెరిఫికేషన్‌లో ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు.




# తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిస్తే సహించం..

- ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
తెలంగాణ గౌరవాన్ని అవమానించేలా పార్లమెంటులో వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే యావత్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ అనేది కోట్లాది ప్రజల త్యాగాల ఫలితమని, ఆ ఉద్యమానికి ప్రాణం పోసి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని అవమానించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. తెలంగాణ అస్తిత్వంపై మాట్లాడే అర్హత అసలు తేజస్వి సూర్యకు ఏముందని ప్రశ్నించారు.? పార్లమెంటులో తెలంగాణకు వ్యతిరేకంగా ఇన్ని మాటలు అంటున్నా అక్కడున్న కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు స్పందించకపోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అదే సభలో టీఆర్ఎస్ ఎంపీలు ఉండి ఉంటే తేజస్వి సూర్య లాంటి వారికి అక్కడికక్కడే గట్టి సమాధానం ఇచ్చి నోరు మూయించేవారని అన్నారు. తెలంగాణపై ప్రేమ ఉందని నిత్యం పలవరించే కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఈ విషయంపై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని, ఇది తెలంగాణ ప్రజలందరినీ అవమానించడమేనని అన్నారు.? తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, సిరిమల్లె హరీష్, భాను రాజు, అమీర్, సయ్యద్ శేఖర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీలో గంభీరావుపేట టైటాన్స్ ఘనవిజయం

- యువత క్రీడల్లో రాణించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**బలగం టీవీ, గంభీరావుపేట:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి ఇస్తాయని , గ్రామీణ యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఉత్సాహభరితంగా సాగిన 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో గంభీరావుపేట టైటాన్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో గంభీరావుపేట ఈగల్స్ టీంపై ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ ముగింపు వేడుకలకు బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ముఖ్య అతిథిగా హాజరై, గెలుపొందిన టీంకు 50 వేల నగదు, ట్రోపీని, రన్నర్ టీంకు 20వేల నగదు, ట్రోపీని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా కేసీఆర్ కప్ నిర్వహిస్తున్నామని,యువత కేవలం స్మార్ట్‌ఫోన్లకే పరిమితం కాకుండా, మైదానంలోకి వచ్చి తమ నైపుణ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ క్రీడాకారులకు అండగా ఉంటుందని, గత పదేళ్ల పాలనలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించడమే నిజమైన క్రీడా స్ఫూర్తి అని,క్రీడల వల్ల క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయని, అది యువత భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాకేత్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ స్వామి గౌడ్, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజు, పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, వార్డ్ మెంబర్స్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం..

**బలగం టీవీ, వేములవాడ:**
గత 16 ఏళ్లుగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాల్లో నిరంతర సేవలు అందిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు ను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఉత్సవ కమిటీ కో-కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు.
అవార్డు గ్రహీత నీరటి శ్రీనివాస్ వేములవాడకు చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గత దశాబ్దంన్నర కాలంగా దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రీనివాస్ చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజుతో పాటు నాయకులు మేట్ట దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో-కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే చందుర్తి మండల అధ్యక్షులు హాసినిపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నిరటి కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నె నాగేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి..

- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:**
ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు.అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర..

- రెండు ఏళ్లుగా లేని పనులు ఇప్పుడే గుర్తొచ్చాయా?
- నేషనల్ హైవేను తవ్వడం దుర్మార్గం!
- కేసీఆర్ సభకు ప్రజలు రాకుండా రోడ్లు కట్ చేస్తారా?
- కుట్రతో తన స్వార్థం కోసం జగిత్యాల ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కి గుణపాఠం తప్పదు
- వెంటనే డైవర్షన్ రోడ్ ఏర్పాటు చేయకపోతే కోర్టుకు వెళ్తాం
- ఆర్ అండ్ బీ శాఖకు వేముల హెచ్చరిక



**బలగం టీవీ, జగిత్యాల:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అత్యంత నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. జగిత్యాల పట్టణ శివార్లలో నేషనల్ హైవే (చీం-63) పై రోడ్డును తవ్వి పనులు చేపట్టిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉంది.ఆర్మూర్ బాల్కొండ, కోరుట్ల, మెట్‌పల్లి వైపు నుంచి వచ్చే ప్రజలు, పార్టీ కార్యకర్తలు సభకు రాకుండా అడ్డుకోవడానికే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రధాన రహదారిని తవ్వేయడం జరిగిందని ఆరోపించారు. పనులు ప్రారంభం కాకముందు నాలుగైదు రోజుల ముందుగానే జిల్లా పార్టీ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రావు డైవర్షన్ రోడ్ ఏర్పాటు చేసినంక నే రోడ్ కట్ చేయాలనీ కోరినా కూడా కుట్రపూరితంగా చీం రోడ్డు మొత్తం కట్ చేసారు అని అన్నారు ఇక్కడ బ్రిడ్జి పనులు మంజూరై రెండేళ్లు కావస్తోంది. అప్పటి నుంచి పనులు చేయకుండా, సరిగ్గా కేసీఆర్ గారి సభకు రెండు రోజుల ముందే రోడ్డు కట్ చేయడం వెనుక ఉన్న దురుద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఇది జగిత్యాల ఎమ్మెల్యే సంకుచిత స్వభావానికి నిదర్శనమని మండిపడ్డారు.
ఒక సివిల్ ఇంజనీర్‌గా, మాజీ ఆర్ అండ్ బీ మంత్రిగా చెబుతున్నాను.. నేషనల్ హైవేపై పనులు చేసేటప్పుడు ముందుగా ప్రత్యామ్నాయంగా 'బైపాస్ రోడ్డు'ఏర్పాటు చేయాలి. ఇది కనీస నిబంధన. కానీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిసి కూడా కనీసం డైవర్షన్ ఇవ్వకుండా రోడ్డును పూర్తిగా మూసివేయడం దుర్మార్గమని విమర్శించారు. సభ సంగతి పక్కన పెడితే, జగిత్యాల నియోజకవర్గ ప్రజలు తమ దైనందిన పనుల కోసం పట్టణానికి రావాలంటే కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులు చీం(వీశీతీష్ట్ర ) రాజు తో మాట్లాడారు , వెంటనే ఇక్కడ డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నందుకు ఆర్ అండ్ బీ శాఖపై, సంబంధిత అధికారులపై న్యాయస్థానంలో కేసు వేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ టికెట్ ఇచ్చి గెలిపిస్తే, ఇవాళ ఆయన సభనే అడ్డుకోవాలని చూడటం ఎమ్మెల్యే అవివేకమని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా జగిత్యాల సభను లక్షలాది మందితో విజయవంతం చేసి తీరుతామని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పు వల్ల దళిత క్రైస్తవులకు అన్యాయం..




- న్యాయం కోసం క్రైస్తవులందరూ ఐక్యతతో పోరాడాలి
- పాస్టర్స్ జిల్లా అధ్యక్షుడు, జీవన్ ఇండియా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పు వలన దళిత క్రైస్తవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా మత స్వేచ్ఛ ఉంటుందని రాజ్యాంగానికి విరుద్ధంగా తీర్పు రావడంతో దళిత క్రైస్తవులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. కులం వేరు మతం వేరు కులం పుట్టుకతో వస్తుందని కానీ మతం నమ్మకానికి సంబంధించిందని మతం ఎప్పుడైనా మారతారని కులం మాత్రం ఎప్పటికీ అలాగే ఉంటుందని అన్నారు. చట్ట సవరణ విషయంలో దళిత క్రైస్తవులకు మద్దతుగా మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. దళిత క్రైస్తవులు అణచివేతకు గురవుతున్నారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు.
జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్ మాట్లాడుతూ.. ఐక్యతతో ఉన్న క్రైస్తవులను విడగొట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని క్రైస్తవులను కులాల వారిగా విభజించి ఐక్యతను విరిచి వేయాలని చూస్తున్నారని అన్నారు. క్రైస్తవ్యంలో అన్ని కులాల వారు ఉన్నారని కానీ దళిత క్రైస్తవులకు మాత్రమే సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విడదీసే కుట్ర జరుగుతుందని అన్నారు. దళిత క్రైస్తవులను భయభ్రాంతులకు గురి చేయడానికి ఈ తీర్పు వచ్చిందని క్రైస్తవులందరూ ఒక్కతాటిపై ఉండి దళిత క్రైస్తవులకు న్యాయం జరిగే వరకు కలిసి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దళిత క్రైస్తవుల పోరాటానికి దళిత సంఘాలు, ముస్లిం మైనార్టీలు అందరూ కూడా ఐక్యమత్యంతో కలిసి రావాలని దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనుకకు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి ఎలీషా, దేవయ్య, జాయింట్ సెక్రెటరీ నతానియల్, మీడియా కన్వీనర్ కులేరి కిషోర్ కుమార్, ఈసీ మెంబర్లు ప్రసాద్, స్టీరింగ్ కమిటీ సభ్యులు విద్యానందం, పౌల్, పాస్టర్లు ఏసు పాల్, ఐజయ్య, బి క్రీస్తు దాస్, గిద్యోను, జాన్, సంసోన్, తదితరులు పాల్గొన్నారు.

# సెస్ విలీనం కోరుతూనే కేసు వేశా ...

- ప్రైవేటుపరం అని తప్పుడు ప్రచారం చేస్తుండు..
- చైర్మన్ చిక్కాల వ్యాఖ్యలు పచ్చి అబద్ధం..
- సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, కేవలం తన ప్రతిష్టను దిగజార్చడానికే ఆయన అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ మండిపడ్డారు.
శనివారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బియ్యంకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెస్ సంస్థను ప్రైవేటుపరం చేయాలని తాను కేసు వేసినట్లు చిక్కాల రామారావు చెప్పడం హాస్యాస్పదమని, వాస్తవానికి 2024 ఫిబ్రవరి 21న నాటి ఈఆర్సీ చైర్మన్ రంగారావు ఇచ్చిన నివేదిక ప్రకారం.. సెస్ సంస్థను ఎన్పీడీసీఎల్ (ఛీంణజూ)లో విలీనం చేయాలని హైకోర్టును ఆశ్రయించానని అన్నారు. ఈ విషయాన్ని తప్పుగా చిత్రీకరిస్తున్న చిక్కాల వైఖరిని కోర్టు దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.? నిబంధనలకు విరుద్ధంగా రిటైర్డ్ ఉద్యోగి రాంరెడ్డిని లైజన్ ఆఫీసర్‌గా నియమించి, నెలకు 50 వేల రూపాయల జీతం చెల్లించి, సంస్థకు లక్షలాది రూపాయల నష్టం చేశారని ఆరోపించారు. అసలు అటువంటి ఉద్యోగమే శాంక్షన్ కాలేదని సెస్ ఎండీ రాతపూర్వకంగా తెలిపారని అన్నారు . అలాగే 2023 జనవరి నుండి తన సొంత వాహనాన్ని కిరాయికి పెట్టి, నెలకు 60 వేల రూపాయల డీజిల్ ఖర్చును సంస్థ ఖాతా నుండి వాడుకుంటున్నారని, తన అన్న కొడుకును డ్రైవర్‌గా నియమించుకుని జీతం ఇప్పిస్తున్నారని అన్నారు . హైదరాబాద్-సిరిసిల్ల మధ్య తన వ్యక్తిగత పనుల కోసం సంస్థ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, వీటన్నింటికీ సంబంధించి పక్కా ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ అక్రమాలను ఆధారాలతో సహా కోర్టుకు సమర్పించామని, చిక్కాల రామారావు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కోశాధికారి చిప్ప దేవదాస్, సభ్యులు మడికొండ శ్రీనివాస్ ఉన్నారు.



# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

**ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తాం.. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ గీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి పోటీల్లో 'శ్రీ కృష్ణవేణి' విద్యార్థుల విజయభేరి

- క్విజ్‌లో ప్రథమ బహుమతి కైవసం.. విద్యార్థులను అభినందించిన కలెక్టర్ గరిమా అగర్వాల్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వివిధ పోటీల్లో స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. క్విజ్ పోటీల్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బి. మంజునాథ్, బి. బసంత్, డి. హర్షవర్ధన్ ల బృందం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచినారు. వీరితో పాటుగా వ్యాస రచన విభాగంలో ఎం.డి. హుమేరా (9వ తరగతి) తృతీయ బహుమతి సాధించగా, రంగోలి పోటీల్లో వైష్ణవి, నిత్యశ్రీ, హర్ష గాయత్రిల బృందం తమ సృజనాత్మకతతో జిల్లా స్థాయిలో మూడవ బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.. ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ, తల్లిదండ్రుల నిరంతర సహకారం వల్లే విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించగలిగారని, భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాఠశాల కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి ఆకాంక్షించారు.

## కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేయనున్న బీఆర్ఎస్..

**బలగం టీవీ, హైదరాబాద్:**





కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ విభజనను ఇండియా--పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి కలిసి ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో తేజస్వి సూర్యపై అధికారిక ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన చారిత్రక సందర్భాన్ని అవమానించేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని, ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# రైతులపై కేసులు వెంటనే రద్దు చేయాలి

- వేముల ప్రశాంత్ రెడ్డి

**బలగం టీవీ, ఆర్మూర్:**



రుణమాఫీ చేయమని అడిగినందుకు కమ్మర్పల్లి బిఆర్ఎస్ నాయకులు, రైతులపై అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బాల్కొండ నియోజకవర్గంలో 52,000 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా కేవలం 22,000 మంది రైతులకు రుణమాఫీ చేసి ఇంకా 30,000 మంది రైతులకు రుణమాఫీ చేయనందుకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని నిలదీసినందుకు కమ్మర్పల్లి దీక్షా పార్టీ నాయకులను, రైతులపై అక్రమ కేసులు పెట్టి గత రెండేండ్లుగా కోర్టుల చుట్టూ తిప్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

శుక్రవారం రోజు ఆర్మూర్ కోర్టులో కేసు హియరింగ్‌కు హాజరైన దీక్షా నాయకులు,రైతులు తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేయడం సమంజసమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వాటిని నెరవేర్చాలని ప్రశ్నించిన దీక్షా నాయకులు, రైతులను కోర్టుల చుట్టూ తిప్పించడం అత్యంత బాధాకరమని, ఇది రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య ధోరణిని చూపిస్తోందని విమర్శించారు.

తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని ,పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని ,రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.



## భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నటి అనన్య నాగళ్ల...

**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల, లీసా' చిత్ర యూనిట్ సభ్యులు తో కలసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈవో భాస్కర శర్మ ఆమెకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్ రెడ్డి, వీడియో గ్రాఫర్, డైరెక్టర్ జోహార్, ప్రొడ్యూసర్ చందు, అలాగే ప్రొడ్యూసర్ బీరప్ప నేని శివ పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తాం



- జీవో 252 లో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం
- జర్నలిజంతో సంబంధం లేనివారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా చూడాలి
- ఎలైట్ పీపుల్స్ నుంచి జర్నలిస్టులను తొలగించాలి
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

**బలగం టీవీ, మేడ్చల్**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్థన మేరకు 252 జీవోలో, అవసరమైన మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి

కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులేవరికీ అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తారని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు.

## మెట్రో స్టేషన్ల పార్కింగ్‌లలో షెడ్స్ ఏర్పాటు చేయాలి

- మెట్రో ఎండీకి డీవైఎఫ్ఐ వినతిలిలి

**బలగం టీవీ, హైదరాబాద&ల**



నగరంలోని మెట్రో స్టేషన్ల పార్కింగ్ ప్రాంతాల్లో షెడ్స్ ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ హైదరాబాద్ నగర కమిటీ మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి జావీద్, నగర ఉపాధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులు మెట్రో సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో స్టేషన్ల వద్ద పార్కింగ్ సౌకర్యాలు కీలకంగా మారాయని పేర్కొన్నారు. నగరంలోని దాదాపు 66 మెట్రో స్టేషన్లలో పార్కింగ్ ప్రాంతాల్లో సరైన షెడ్స్ లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెయిడ్ పార్కింగ్ ఉన్నప్పటికీ వాహనాలకు రక్షణ లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రస్తుతం నగరంలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల వరకు నమోదవుతున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనాలు ఎండలో నిలిపివేయడం వల్ల ఫైర్ ప్రమాదాలు, పంచర్ సమస్యలు వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు.

## తేజస్వి సూర్య వ్యాఖ్యలు తెలంగాణ గౌరవానికి భంగం

- క్షమాపణలు చెప్పాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరశురాము

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



తేజస్వి సూర్య చేసిన ఆంధ్రప్రదేశ్--తెలంగాణ రాష్ట్ర విభజనను ఇండియా--పాకిస్తాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ రాజన్న సిరిసిల్లా జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మ్యాకల పరశురాము ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది కేవలం ఒక వ్యాఖ్య మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం యాభై ఏళ్లపాటు సాగిన దీర్ఘ పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత మరియు సాధారణ ప్రజల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని గుర్తుచేశారు. అలాంటి చారిత్రాత్మక ఉద్యమాన్ని తక్కువ స్థాయి పోలికలతో అవమానించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేమని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పరశురాము స్పష్టమైన డిమాండ్లు వ్యక్తం చేశారు. తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తపడాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజలు ఈ అవమానాన్ని సహించబోరని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసే పరిస్థితి తలెత్తుతుందని తెలిపారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

# యూఎస్ ట్రేడ్ డీల్ చట్టాలను వెనక్కి తీసుకోవాలి




**యువజన కాంగ్రెస్ ధర్నాలో మంత్రి సీతక్క**

**నవతెలంగాణ - ముషీరాబాద్**

ప్రధాని నరేంద్ర మోడీ తలవంచితే దేశం తలవంచినట్టు కాదని, యూఎస్ ట్రేడ్ డీల్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశ ప్రజల ఆవేదన మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను, మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఫిషరీ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ట్రేడ్ ఒప్పందాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, స్థానిక వ్యాపారులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ విధమైన ఒప్పందాలు దేశ స్వాభిమానానికి విరుద్ధమని, వెంటనే రద్దు చేసి దేశ ప్రయోజనాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు, చేయడం సరికాదని, కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దూరదష్టితో పాలన సాగించి పరిశ్రమలు, వ్యవసాయం అభివద్ధికి పునాది వేశారని పేర్కొన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ నాయకత్వంలో దేశం అభివద్ధి దిశగా ముందడుగు వేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశలో పనిచేయడం లేదని విమర్శించారు. గుండు సూది కూడా తయారు కానటువంటి ఈ దేశంలో ఇవాళ రాకెట్లు తయారవుతుంటే ఈ గొప్ప తనం నెహ్రూ, ఇందిరా గాంధీ లదే అన్నారు. ఇది మోడీ గొప్పతనం కాదని, కానీ రెడీమేడ్ నాయకుడుగా మోడీ ఫోటోలకుపోజులిస్తున్నారని విమర్శించారు. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను మాట్లాడుతూ దేశ రైతులు కష్టపడి పండించిన పంటలకు నష్టం కలిగించే విధంగా విదేశీ ఒప్పందాలు ఉన్నాయని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ఖర్గే ట్రేడ్ డీల్‌పై ప్రశ్నిస్తూనే ఉన్నారని, వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీ భవిష్యత్తు అని, వారికి నాయకత్వ అవకాశాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కాపాడేది యువజన కాంగ్రెస్ అని తెలిపారు. పార్లమెంటులో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, దక్షిణాది రాష్ట్రాలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దేశ బాధ్యత యువతపై ఉందని, దేశ ప్రయోజనాల కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## నాచారంలో భారీ అగ్నిప్రమాదం

**కాటన్ గిడ్డంగి దగ్ధం... రహదారి మూసివేత**

**బలగం టీవీ, హైదరాబాద్**

నగరంలోని నాచారం పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నాచారం నుంచి చిలుకానగర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న కాటన్ మిల్లు గిడ్డంగిలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగిసిపడటంతో గోదాములో నిల్వ ఉన్న సరుకు పూర్తిగా దగ్ధమైంది. అగ్ని జ్వాలలు పక్కనే ఉన్న మ్యాట్రెస్ కంపెనీకి కూడా వ్యాపించాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి శ్రమిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా నాచారం--చిలుకానగర్ ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేసి ట్రాఫిక్‌ను మళ్లించారు.

# ఉత్కంఠ పోరులో సన్‌రైజర్స్ అద్భుత విజయం...



- చెన్నైపై 10 పరుగుల తేడాతో గెలుపు
- చివరి ఓవర్ థ్రిల్లర్‌లో ఉత్కంఠ భరిత ముగింపు

**బలగం టీవీ, హైదరాబాద్**

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం ఉత్కంఠతో ఊగిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయం నమోదు చేసింది. దాదాపు ఓటమి ఖాయం అనుకున్న స్థితి నుంచి గట్టెక్కిన సన్‌రైజర్స్ 10 పరుగుల తేడాతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.

195 పరుగుల లక్ష్యఛేదనలో చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్లో చెన్నైకి 18 పరుగులు అవసరమైన సమయంలో సన్‌రైజర్స్ కెప్టెన్ ఇషాన్ కిషన్ బంతిని ప్రఫుల్ హింగేకు అప్పగించాడు. ఒత్తిడిలో బౌలింగ్ చేసిన హింగే కీలక సమయంలో వికెట్ తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. చివరి రెండు బంతుల్లో కేవలం రెండు పరుగులు మాత్రమే రావడంతో సన్‌రైజర్స్ విజయం ఖాయం అయింది.

అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. యువ ఆటగాడు అభిషేక్ శర్మ 22 బంతుల్లో 59 పరుగులతో దూకుడుగా ఆడాడు. ట్రావిస్ హెడ్ (23)తో కలిసి తొలి వికెట్‌కు వేగంగా పరుగులు జోడించాడు. అనంతరం హెన్రిచ్ క్లాసెన్ 39 బంతుల్లో 59 పరుగులతో జట్టును నిలబెట్టాడు.

చెన్నై బౌలర్లలో అన్షుల్ కంబోజ్, జామీ ఓవర్టన్ చెరో మూడు వికెట్లు తీయగా, ముఖేష్ చౌదరి రెండు వికెట్లు పడగొట్టాడు.

లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ కూడా పోరాడింది. ఆయుష్ మాత్రే 13 బంతుల్లో 30 పరుగులతో వేగంగా ఆడగా, మాథ్యూ షార్ట్ (34), సర్ఫరాజ్ ఖాన్ (25), శివమ్ దూబే (21) తమ వంతు కృషి చేశారు. అయినప్పటికీ, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోవడంతో జట్టు వెనుకబడింది.

సన్‌రైజర్స్ బౌలర్లలో ఎషాన్ మలింగ 3 వికెట్లు తీసి మెరిశాడు. నితీష్ కుమార్ రెడ్డి రెండు వికెట్లతో పాటు సమర్థవంతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ విజయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో ముందంజ వేసింది.

# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోరుకి బ్రేక్..

- ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌దే గెలుపు
- చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు
- ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం



**బలగం టీవీ, హైదరాబాద్**

ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. కేఎల్ రాహుల్ (57), స్టబ్స్ (60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు మెరిపించాడు. రెండు సిక్సర్లు కొట్టి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం. అటు ఢిల్లీకి మూడో విజయం. వరుసగా రెండు మ్యాచులు నెగ్గిన బెంగళూరు.. మూడో మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించినప్పటికీ.. ఢిల్లీ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి స్కోర్ వేగాన్ని కట్టడి చేశారు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ (19), సాల్ట్ (63) తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. మొదటి ఓవర్లోనే 13 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ వేగంగా మొదలుపెట్టారు.

అయితే లుంగీ ఎంగిడి వేసిన 6వ ఓవర్లో కోహ్లీ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడుతూ 38 బంతుల్లో 63 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో సాల్ట్ ఔట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్స్ స్లో అయ్యింది. ఇక మధ్య ఓవర్లలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ బెంగళూరు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. రజత్ పాటిదార్ (8), దేవదత్ పడిక్కల్ (18) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. అక్షర్ పటేల్ కీలకమైన సమయంలో టిమ్ డేవిడ్ (26) వికెట్ తీసి ఆర్సీబీని దెబ్బతీశాడు. చివరి 5 ఓవర్లలో ఆర్సీబీ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారని అనుకున్నా.. టీ నటరాజన్, లుంగీ ఎంగిడి అద్భుతమైన యార్కర్లతో ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేశారు. 19వ ఓవర్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఢిల్లీ పైచేయి సాధించింది. చివరి ఓవర్లో భువనేశ్వర్ కుమార్ క్రీజులోకి వచ్చి ఒకట్రెండు పరుగులు తీయడంతో బెంగళూరు స్కోరు 175కి చేరింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా, ఎంగిడి, ముఖేష్ కుమార్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్రకి బ్రేక్ వేసింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో.. చివరికి ఢిల్లీనే విజయం వరించింది. 176 రన్స్ టార్గెట్‌ను ఢిల్లీ జట్టు 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది.

మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఒకే వేదికగా 100 మ్యాచ్‌లు ఆడిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఈ ఫీట్ సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీకి ఇది 100వ మ్యాచ్. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు. కోల్‌కతానైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్ తమ హోమ్ గ్రౌండ్స్ 90 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐపీఎల్ 2008లో ఇదే రోజు(ఏప్రిల్ 18న) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సీబీ తొలి మ్యాచ్ ఆడింది. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఇదే రోజు చిన్నస్వామి స్టేడియం వేదికగా 100వ మ్యాచ్‌ను పూర్తి చేసుకుంది. ఈ 100 మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ 49 గెలిచి 46 మ్యాచ్‌ల్లో ఓడింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితాలు తేలలేదు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ 98 మ్యాచ్‌లు ఆడి 54 గెలిచింది. 42 మ్యాచ్‌ల్లో ఓడిన కేకేఆర్.. రెండింటిలో ఫలితాలు తేలలేదు. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై 95 మ్యాచ్‌లు ఆడి 58 గెలిచింది. మరో 37 మ్యాచ్‌ల్లో ఓడింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా 89 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 39 గెలిచి 49 మ్యాచ్‌ల్లో ఓడింది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ 80 మ్యాచ్‌లు ఆడి 53 గెలిచింది.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.ఈ టోర్నీలో ఆర్‌సీబీ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శుభారంభం చేసిన ఆర్‌సీబీ సీఎస్‌కే, లక్నో సూపర్ జెయింట్స్‌లను ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది.

# తప్పుగా అర్థం చేసుకున్న నెటిజన్లు

- జర్మనీ మోడల్ లిజ్లాజ్ వివరణ

**బలగం టీవీ, హైదరాబాద్**



జర్మనీ మోడల్ లిజ్లాజ్ ఒక్క రోజులో సోషల్? మీడియాలో పాపులరైంది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆమె పోస్టుకు లైక్ రావడంతో లిజ్లాజ్ పేరు ఒక్కసారిగా వైరల్? అయింది. ఆమె పోస్ట్?కు లైక్? కొట్టండంతో నెటిజన్లు కోహ్లీని ట్రోల్ చేస్తున్నారు. దీనిపై లిజ్లాజ్ స్పందిస్తూ కోహ్లీపై విమర్శలు రావడం తనకు బాధగా అనిపించిందని తెలిపింది.విరాట్? కోహ్లీ తన పోస్ట్?ని లైక్? చేసినందుకు చాలా సంతోషపడ్డానని లిజ్లాజ్ తెలిపింది. "విరాట్ కోహ్లీ నా ఫొటోని లైక్ చేసినప్పుడు ముందుగా నేనెంతో సంతోషించాను. ఆ తర్వాత ఆ పోస్ట్‌ని ఆయన అన్‌లైక్ చేశారు. అనుకోకుండా నేను పాపులర్ అయినందుకు ఆనందమే కానీ, తర్వాత బాధగా అనిపించింది. ఈ ఒక్క లైక్ సోషల్ మీడియాలో ఇంత పెద్ద స్టోరీ అవుతుందని అనుకోలేదు. నా ఫొటోని కోహ్లీ లైక్? చేసినందుకు ఇంతగా ట్రోల్ చేస్తారనుకోలేదు. ఆ లైక్ వెనక కోహ్లీకి ఏ దురుద్దేశం లేకపోయినా నెటిజన్లు తప్పుగా అర్థం చేసుకున్నారు. ఏదేమైనా నా ఫొటోని స్టార్ క్రికెటర్ లైక్ చేసినందుకు గర్వంగా అనిపించింది" అని లిజ్లాజ్ పేర్కొంది. ఈ జర్మనీ మోడల్ లిజ్లాజ్? ఐపీఎల్ మ్యాచ్‌లను తెగ ఇష్టపడుతుంది. అందులోనూ ఆర్సీబీకి వీరాభిమాని అని గతంలో చెప్పింది. తాజాగా లిజ్లాజ్ ఆర్సీబీ జెర్సీ ధరించి పాటపాడుతున్న ఓ వీడియోని ఇన్‌స్టాలో పోస్టు చేసింది. దీంతో నెటిజన్లు 'ఆర్సీబీ తదుపరి ఆడనున్న మ్యాచ్‌కి మీరు వస్తున్నారా?' అంటూ ఆ వీడియోకు నెటిజన్ కామెంట్ పెట్టారు. 'కచ్చితంగా ఒక రోజ వస్తాను' అని లిజ్లాజ్ ఆ కామెంట్?కు రిప్లై ఇచ్చింది.లిజ్లాజ్ జనవరి 30న తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. గోల్డెన్ అవర్ షాట్స్ అంటూ సూర్యాస్తమయం వేళ దిగిన ఆ ఫొటోలకు విరాట్ కోహ్లీ లైక్ కొట్టినట్లు నెటిజన్లు గుర్తించారు. ఈ వార్త బయటకు రాగానే అసలు ఈ లిజ్లాజ్ ఎవరు? అని గూగుల్ చేయడం మొదలుపెట్టారు. లిజ్లాజ్ జర్మనీకి చెందిన ఒక వ్లాగర్ ,సింగర్ అని తెలుసుకున్నారు. ఈమె ఎంఎస్సీ సైకాలజీ పూర్తి చేసింది. ఇన్?స్టాగ్రామ్?లో ఆమెకు సుమారు 4.27 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. విరాట్ కోహ్లీ లాంటి సెలబ్రిటీలు పొరపాటున స్క్రీన్ స్క్రోల్ చేస్తున్నప్పుడు లైక్ బటన్ ప్రెస్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీ కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల వారిని ఆయన ఫాలో అవుతుంటారని, అందులో భాగంగానే లైక్ కొట్టి ఉండొచ్చని అంటున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న వేళ కోహ్లీకి సంబంధించిన ఈ చిన్న విషయం కూడా పెద్ద సెన్సేషన్?గా మారింది.భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్ని ఇష్టపడే విదేశీయులు చాలామందే ఉన్నారు. తానూ ఈ జాబితాలో ఉన్నానంటోంది లిజ్లాజ్. ఆమెకు మన దేశమంటే ఎంతిష్టమంటే ఇప్పటికే ఇక్కడి కట్టూ–బొట్టును నేర్చుకుంది. సంస్కృతీ సంప్రదాయాల్ని ఒంటబట్టించుకుంది. ఆమె భారత పర్యటనకు వచ్చిన ప్రతిసారీ వారాలు, కొన్నిసార్లు నెలల తరబడి ఇక్కడే ఉండేందుకు ఆసక్తి చూపుతుంది. దిల్లీ, ముంబయి, బెంగళూరు, గోవా ఇలా ఇప్పటికే చాలా ప్రదేశాలను చుట్టేసింది. ఇక్కడి దేవాలయాలను దర్శించుకుంటుంది. పెళ్లిళ్లకూ హాజరవుతుంటుంది. చీర కట్టుకొని, బొట్టు పెట్టుకొని సంప్రదాయబద్ధంగా తయారవడమంటే తనకు ఇష్టమని చెప్పింది. తన ఇన్‌స్టా పేజీలో పోస్ట్ చేసే ట్రావెల్ కంటెంట్‌లో ఇండియా టూర్‌కు సంబంధించినవే ఎక్కువగా ఉంటాయి.

# సూర్య కెప్టెన్సీకి శ్రేయస్ అయ్యర్ ఎసరు..!

**బలగం టీవీ, హైదరాబాద్**





టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన వైఫల్యాన్ని కొనసాగిస్తున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. కెప్టెన్‌గా పంజాబ్ కింగ్స్‌ను ఓటమెరుగని జట్టుగా నడిపిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై కేవలం 35 బంతుల్లో 66 పరుగులు చేసి పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.దాంతో సూర్యకుమార్ యాదవ్ టీ20 కెప్టెన్సీకి ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయ్యర్ నిలకడైన ప్రదర్శన జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్‌ను సూర్య విజేతగా నిలబెట్టినా.. గతేడాదిగా అతను బ్యాటింగ్‌లో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. తాజా ఐపీఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 106 పరుగులు మాత్రమే చేసాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ అమెరికాతో మినహా మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విఫలమయ్యాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో డకౌట్ అవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028తో పాటు తదుపరి రెండు టీ20 ప్రపంచకప్‌లను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ టీమ్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో ఉంది. ఈ ప్రణాళికల్లో భాగంగా బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాడినే కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఇంగ్లండ్, ఐర్లాండ్ సిరీస్‌ల తర్వాత సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీపై బీసీసీఐ పునరాలోచన చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గానే కాకుండా.. విజయవంతమైన కెప్టెన్‌గా సత్తా చాటాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు నడిపించిన అతను, 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు కప్ గెలిపించాడు. ప్రస్తుతం పంజాబ్ జట్టును అగ్రస్థానంలో నిలుపుతున్నాడు. హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్ వంటి ఇతర ఆటగాళ్ల కూడా తడబుడుతుండటంతో భారత తదుపరి కెప్టెన్సీ బాధ్యతలు అందుకునే అవకాశం శ్రేయస్ అయ్యర్‌కు ఎక్కువగా ఉంది. సూర్య బ్యాటింగ్ ఫామ్ అందుకోకపోతే.. అయ్యర్ భారత టీ20 జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఐసీయూలో షాపూర్ జాద్రాన్

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్ షాపూర్ జద్రాన్ తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు ప్రస్తుతం ఈ ఫాస్ట్ బౌలర్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. పాకిస్తాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్ ఆసుపత్రిలో షాపూర్ జద్రాన్ ఉన్న కొన్ని ఫోటోలను షేర్ చేసి, అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. తాను జద్రాన్ సోదరుడితో మాట్లాడానని, అతడి ఆరోగ్యం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని షాహిద్ అఫ్రిది పేర్కొన్నాడు. 38 ఏళ్ల షాపూర్ జద్రాన్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో అతడ్ని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్ఘన్ క్రికెటర్ డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నాడు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఉమర్ అక్మల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో షాపూర్ జద్రాన్ ఫోటోలను షేర్ చేశాడు. ఇది చూసిన ఆఫ్ఘాన్ క్రికెటర్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. అతడె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఉమర్ అక్మల్ ఎక్స్ ఖాతాలో షాపూర్ జద్రాన్ ఫోటోను షేర్ చేస్తూ భావోద్వేగానికి లోనయ్యాడు. షాపూర్ జద్రాన్ సోదరుడు నాకు స్నేహితుడు లాంటివాడు. క్రికెటర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని' పోస్ట్ చేశాడు. షాహిద్ అఫ్రిది కూడా షాపూర్ జద్రాన్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. ఫోన్‌లో జద్రాన్ సోదరుడితో మాట్లాడానని అఫ్రిద్ తెలిపాడు. ఆ కుటుంబానికి తమ మద్దతు ఉంటుందన్నాడు.'షాపూర్ జద్రాన్ సోదరుడితో ఫోన్‌లో మాట్లాడాను. ఆఫ్ఘాన్ బౌలర్ పరిస్థితి గురించి విని చాలా బాధపడ్డాను. అతడు ఎల్లప్పుడూ మైదానంలో పోరాడే యోధుడు. ఈ కష్టాన్ని కూడా పోరాడి గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. మీరు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని అఫ్రిద్ తన పోస్టులో రాసుకొచ్చాడు. నివేదికల ప్రకారం, జద్రాన్‌కు తెల్ల రక్త కణాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. దాంతో అతడి పరిస్థితి విషమంగా ఉంది. పరీక్షించిన డాక్టర్లు అతడ్ని ఐసీయూలోకి షిఫ్ట్ చేసి చికిత్స అందిస్తున్నారు. షాపూర్ జద్రాన్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్. తన కెరీర్‌లో చాలా మంది దిగ్గజ బ్యాటర్లను అవుట్ చేశాడు. ప్రపంచంలోని ప్రతి పెద్ద జట్టుపై అతడు మ్యాచ్‌లు ఆడాడు. 2009 నుండి 2019 మధ్య షాపూర్ జద్రాన్ 44 వన్డేలు, 36 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. జద్రాన్ వన్డేలలో 43 వికెట్లు పడగొట్టగా టీ20లలో 37 వికెట్లు తీశాడు. జద్రాన్ ఓవరాల్‌గా 83 టీ20 మ్యాచ్‌లలో 90 వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు.

# వరుసగా వికెట్లు కోల్పోవడం మా పతనాన్ని శాసించింది

- ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్

**బలగం టీవీ, హైదరాబాద్**



బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమికి ప్రధాన కారణమని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ అన్నాడు. 15–20 పరుగుల అదనంగా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. అయినప్పటికీ తమ బౌలర్లు మ్యాచ్‌ను ఆఖరి ఓవర్ వరకు తీసుకెళ్లారని కొనియాడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 175 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 19.5 ఓవర్లలోనే ఛేదించి చిరస్మరణీయమైన విజయాన్నందుకుంది. డేవిడ్ మిల్లర్(10 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 22 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ పతనాన్ని శాసించాడు. ఆఖరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి 15 పరుగులు అవసరం కాగా.. రొమారియో షెఫర్డ్ బౌలింగ్‌లో వరుసగా 6,6,4 బాది మరో బంతి మిగిలి ఉండగానే మిల్లర్ మ్యాచ్‌ను ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రజత్ పాటిదార్.. మిడిల్ ఓవర్లలో వరుసగా వికెట్లు కోల్పోవడం తమ పతనాన్ని శాసించిందని అభిప్రాయపడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ కూడా చాలా నెమ్మదిగా ఉందని తెలిపాడు. 'మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది. కానీ మేం 15–20 పరుగులు తక్కువగా చేశాం. మేం మా ఇన్నింగ్స్ ఆరంభించిన విధానానికి భారీ స్కోర్ చేయాల్సింది. ముఖ్యంగా విరాట్ భాయ్, సాల్ట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. కానీ 12–13 ఓవర్ల తర్వాత వరుసగా వికెట్లు కోల్పోవడం మా విజయవకాశాలను దెబ్బతీసింది.తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ కొంచెం నెమ్మదిగా ఉంది. బంతి ఆగుతూ వచ్చింది. తక్కువ స్కోర్ చేసినా.. మ్యాచ్‌ను చివరి ఓవర్ వరకు తీసుకెళ్లడం మాకు ఒక సానుకూల సంకేతం. బౌలర్లు ఏం చేసినా క్లారిటీతో ఉండాలని నేను వారికి చెబుతుంటాను. ఇది సుదీర్ఘమైన టోర్నీ. మేం తిరిగి వెళ్లి ఎక్కడ తప్పులు జరిగాయో సమీక్షించుకుంటాం. వాటిని సరిదిద్దుకుంటాం.'అని రజత్ పాటిదార్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19.5 ఓవర్లలో 4 వికెట్లకు 179 పరుగులు చేసి ఓటమిపాలైంది. కేఎల్ రాహుల్(34 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57), ట్రిస్టన్ స్టబ్స్(47 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(18 బంతుల్లో 3 ఫోర్లతో 25 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(3/26) మూడు వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా ఒక వికెట్ పడగొట్టాడు.

# అభిషేక్ శర్మ విశ్వరూపం..

**బలగం టీవీ, హైదరాబాద్**



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న 27 మ్యాచ్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 15 బంతుల్లోనే అద్భుతమైన అర్ధ శతకం సాధించి, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇందులో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. సొంతగడ్డపై హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు అభిషేక్ శర్మ చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలు, భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏ బౌలర్ వేసినా బంతిని మైదానం వెలుపలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 15 బంతుల్లోనే తన అర్ధ శతకాన్ని పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ తో పవర్ ప్లే లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. బంతిని ఎదుర్కొన్న ప్రతిసారీ ఎంతో ఆత్మవిశ్వాసంతో కనిపించిన ఈ యువ ఎడమచేతి వాటం బ్యాటర్.. మైదానం నలుమూలలా అద్భుతమైన షాట్లు ఆడాడు.చెన్నై సూపర్ కింగ్స్ ఎంత పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగినా, అభిషేక్ తుఫాను ముందు ఆ వ్యూహాలేవీ పనిచేయలేదు. స్పిన్నర్లు, పేసర్లు అనే తేడా లేకుండా అందరినీ దారుణంగా శిక్షించాడు. బంతి పడటమే ఆలస్యం అన్నట్లుగా కళ్లు చెదిరే కట్ షాట్లు, కవర్ డ్రైవ్ లు, భారీ సిక్సర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని బ్యాటింగ్ దాటికి ఫీల్డింగ్ ఎక్కడ పెట్టాలో అర్థం కాక చెన్నై నాయకత్వం తలపట్టుకుంది. ప్రతి బంతినీ బౌండరీ లైన్ దాటించాలనే కసితో ఆడిన అభిషేక్, క్రీడాభిమానులకు అసలు సిసలైన టీట్వంటీ వినోదాన్ని పంచాడు. ఒక దశలో ప్రత్యర్థి బౌలర్లు బంతిని వేయడానికి సైతం భయపడేలా అతని ఆధిపత్యం కొనసాగింది. 15 బంతుల్లోనే యాభై పరుగుల మార్కును అందుకోవడం ద్వారా ఐపీఎల్ లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాళ్ల సరసన అభిషేక్ సగర్వంగా నిలిచాడు. ఈ యువ ఆటగాడి అద్భుత ప్రదర్శనతో హైదరాబాద్ అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. గ్యాలరీల్లో కూర్చున్న ప్రేక్షకులు అతని ప్రతి షాట్‌ను ఉత్సాహంగా ఆస్వాదిస్తూ కేరింతలు కొట్టారు. ఒకవైపు పిచ్ బ్యాటింగ్‌కు పూర్తిగా సహకరిస్తున్నా, విపరీతమైన ఒత్తిడి ఉండే ఇలాంటి పెద్ద మ్యాచ్‌లో ఎలాంటి బెరుకూ లేకుండా ఇంతటి విధ్వంసం సృష్టించడం అతని అపారమైన ప్రతిభకు అద్దం పడుతోంది. రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్ కొనసాగిస్తే సన్‌రైజర్స్ జట్టుకు టైటిల్ దక్కడం ఖాయమని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఇన్నింగ్స్ తో టోర్నీలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్‌గా అభిషేక్ తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.





# జెర్సీ రంగు మారినప్పటికీ జోరు తగ్గని కోహ్లీ

**బలగం టీవీ, హైదరాబాద్**

సాధారణంగా తమ సంప్రదాయ ఎరుపు రంగు జెర్సీలో అద్భుతాలు చేసే విరాట్ కోహ్లీ, ఆకుపచ్చ జెర్సీలో కూడా మంచి రికార్డులనే నమోదు చేశాడు. ఇప్పటివరకు గ్రీన్ జెర్సీలో 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కింగ్ కోహ్లీ 142 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 522 పరుగులు సాధించాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలు, ఒక అద్భుతమైన శతకం కూడా ఉన్నాయి. ఈ జెర్సీలో బరిలోకి దిగినప్పుడు అతడు ఏకంగా 32 ఫోర్లు, 24 సిక్సర్లు బాది అభిమానులను అలరించాడు. జట్టు జెర్సీ రంగు మారినప్పటికీ తన బ్యాటింగ్ జోరు తగ్గలేదని కోహ్లీ నిరూపించాడు.గ్రీన్ జెర్సీలో విరాట్ కోహ్లీ కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ 2016లో నమోదైంది. ఆ సీజన్‌లో రికార్డు స్థాయిలో 973 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. గుజరాత్ లయన్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తోటి ఆటగాడు ఏబీ డివిలియర్స్ తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 55 బంతుల్లోనే 198 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 109 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కోహ్లీ ఆడిన ఆ చారిత్రాత్మక ఇన్నింగ్స్ వల్ల ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 144 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. గ్రీన్ జెర్సీలో ఆర్సీబీకి లభించిన అతిపెద్ద విజయం ఇదే కావడం విశేషం.2013 నుంచి 2019 వరకు ఆకుపచ్చ జెర్సీలో అదరగొట్టిన కోహ్లీ, ఆ తర్వాత కొన్నేళ్ల పాటు కాస్త ఇబ్బంది పడ్డాడు. ముఖ్యంగా 2021 నుంచి 2024 మధ్య కాలంలో కోల్‌కతా, హైదరాబాద్, రాజస్థాన్ జట్లపై వరుసగా 5, 0, 0, 18 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ నాలుగు మ్యాచ్‌లలో పరుగులు రాబట్టడంలో తీవ్రంగా తడబడ్డాడు.అయితే, 2025 సీజన్‌లో జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్ పై మ్యాచ్ విన్నింగ్ అర్ధ శతకం సాధించి మళ్లీ తన లయ అందుకున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రెండు అద్భుతమైన షాట్లతో మంచి టచ్‌లో కనిపించినప్పటికీ.. 19 పరుగుల వద్ద లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.

ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో విరాట్ కోహ్లీ ప్రయాణం ఆసక్తికరంగా సాగుతోంది. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కొనసాగుతున్న కోహ్లీ.. ఈసారి తన స్ట్రైక్ రేట్‌ను మెరుగుపరుచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాడు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో 158 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు సాధించాడు. ఇందులో రెండు అర్ధ శతకాలు కూడా ఉన్నాయి. అయితే, జట్టు కోసం వేగంగా పరుగులు సాధించే క్రమంలో విరాట్ తరచూ 20 లేదా 30 పరుగుల వ్యవధిలోనే తన వికెట్ కోల్పోతుండటం గమనార్హం.

# వారణాసి కోసం పాట చిత్రీకరణ




కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎస్ఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.

# శౌర్యువ్ దర్శకత్వంలో విజయ్ కొత్త ప్రాజెక్ట్



ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.

# బాలయ్యతో కొరటాల శివ మూవీ



ప్రస్తుతం కొరటాల శివ ఫోకస్ అంతా 'దేవర' సీక్వెల్ పైనే ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో కుదరడం లేదు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయి 'దేవర-2' మొదలవ్వడానికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టేలా ఉంది. ఈ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, కొరటాల ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇప్పటికే ఈ కథను బాలయ్యకు వినిపించడం, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగిపోయాయని సమాచారం. అయితే నందమూరి అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న ఏంటంటే.. దేవర 2 కంటే ముందే ఈ సినిమా ఉంటుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ డేట్స్ దొరికే వరకు వేచి చూడకుండా, బాలయ్యతో ఒక సెన్సేషనల్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కొరటాల భావిస్తున్నారు. ఇది టాలీవుడ్ వరకు పరిమితమవుతుందా లేక పాన్ ఇండియా రేంజ్‌లో ఉంటుందా అనే క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బాలయ్య క్రేజ్ ఇప్పుడు నేషనల్ లెవల్‌లో ఉంది కాబట్టి, ఇది భారీ లెవల్‌లోనే ఉండే అవకాశం ఉం ది. బాలయ్య లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖా యం. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో ఒక సినిమా పట్టాలెక్కనుంది. అలాగే వివేక్ ఆత్రేయ, క్రిష్ వంటి దర్శకులతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ గ్యాప్‌లో కొరటాల శివ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుంది..? ఒకవేళ ఈ సినిమా గనుక మొదలైతే, కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే దేవర-2 మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బాలయ్య మార్క్ యాక్షన్.. కొరటాల మార్క్ సోషల్ మెసేజ్ కలిసి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి. మరి ఎన్టీఆర్ కంటే ముందే కొరటాల బాలయ్య సినిమాను పూర్తి చేస్తారా..? ఈ సినిమా పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది..? అనే విషయాలు తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. మన బాలయ్య ఊపు చూస్తుంటే ఏదైనా సాధ్యమే అనిపిస్తోంది.



# అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి




ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప్' మూవీ సక్సెస్ మీట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశి సమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో మీరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్ని రకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలోకనిపించి,ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప్' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీదుర్గానరేశ్ రూపొందించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా ప్రేక్షకాదరణ పొందింది.

# సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్-ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.





# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోరుకి బ్రేక్..

- ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌దే గెలుపు
- చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు
- ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం

ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. కేఎల్ రాహుల్ (57), స్టబ్స్ (60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు మెరిపించాడు. రెండు సిక్సర్లు కొట్టి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం. అటు ఢిల్లీకి మూడో విజయం. వరుసగా రెండు మ్యాచులు నెగ్గిన బెంగళూరు.. మూడో మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించినప్పటికీ.. ఢిల్లీ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి స్కోర్ వేగాన్ని కట్టడి చేశారు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ (19), సాల్ట్ (63) తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. మొదటి ఓవర్లోనే 13 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ వేగంగా మొదలుపెట్టారు. అయితే లుంగీ ఎంగిడి వేసిన 6వ ఓవర్లో కోహ్లీ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడుతూ 38 బంతుల్లో 63 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో సాల్ట్ ఔట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్స్ స్లో అయ్యింది. ఇక మధ్య ఓవర్లలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ బెంగళూరు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. రజత్ పాటిదార్ (8), దేవదత్ పడిక్కల్ (18) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. అక్షర్ పటేల్ కీలకమైన సమయంలో టిమ్ డేవిడ్ (26) వికెట్ తీసి ఆర్సీబీని దెబ్బతీశాడు. చివరి 5 ఓవర్లలో ఆర్సీబీ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారని అనుకున్నా.. టీ నటరాజన్, లుంగీ ఎంగిడి అద్భుతమైన యార్కర్లతో ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేశారు. 19వ ఓవర్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఢిల్లీ పైచేయి సాధించింది. చివరి ఓవర్లో భువనేశ్వర్ కుమార్ క్రీజులోకి వచ్చి ఒకట్రెండు పరుగులు తీయడంతో బెంగళూరు స్కోరు 175కి చేరింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా, ఎంగిడి, ముఖేష్ కుమార్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్రకి బ్రేక్ వేసింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో.. చివరికి ఢిల్లీనే విజయం వరించింది. 176 రన్స్ టార్గెట్‌ను ఢిల్లీ జట్టు 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఒకే వేదికగా 100 మ్యాచ్‌లు ఆడిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఈ ఫీట్ సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీకి ఇది 100వ మ్యాచ్. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు. కోల్‌కతానైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్ తమ హోమ్ గ్రౌండ్స్ 90 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐపీఎల్ 2008లో ఇదే రోజు(ఏప్రిల్ 18న) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సీబీ తొలి మ్యాచ్ ఆడింది. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఇదే రోజు చిన్నస్వామి స్టేడియం వేదికగా 100వ మ్యాచ్‌ను పూర్తి చేసుకుంది. ఈ 100 మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ 49 గెలిచి 46 మ్యాచ్‌ల్లో ఓడింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితాలు తేలలేదు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ 98 మ్యాచ్‌లు ఆడి 54 గెలిచింది. 42 మ్యాచ్‌ల్లో ఓడిన కేకేఆర్.. రెండింటిలో ఫలితాలు తేలలేదు. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై 95 మ్యాచ్‌లు ఆడి 58 గెలిచింది. మరో 37 మ్యాచ్‌ల్లో ఓడింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా 89 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 39 గెలిచి 49 మ్యాచ్‌ల్లో ఓడింది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ 80 మ్యాచ్‌లు ఆడి 53 గెలిచింది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.ఈ టోర్నీలో ఆర్‌సీబీ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శుభారంభం చేసిన ఆర్‌సీబీ సీఎస్‌కే, లక్నో సూపర్ జెయింట్స్‌లను ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది.

